# ఒక మరణం - ఒక చావు

మంత్రిగారి బామ్మగారు మరణించారు. సరిగ్గా రాత్రి తొమ్మిదిన్నరకి యిహలోకయాత్ర చాలించి పరలోకానికి ప్రయాణం కట్టారు. సమయానికి మంత్రిగారు ఊళ్ళోలేరు. తమ బామ్మగారికి రోజులు దగ్గరికొచ్చాయని తెలుసుకున్నవారైనప్పటికిన్నీ, ప్రజాసేవయే పరమ ధర్మంగా యెంచుకున్న వారుగనక ఆ రోజు ఉదయమే ఊరి కెళ్ళారు.

అక్కడికి యాభైమైళ్ళ దూరానవున్న ఒకానొక పట్టణంలో , ఆస్పత్రి కట్టాల్సిన స్థలంలో ఆస్పత్రి కట్టనివ్వకుండా, ప్రజలకి యితోధికమైన సేవచేసే సదుద్దేశ్యంతో ' ఎయిర్‌కండిషన్ మరియూ బార్ ఎటాచ్‌డ్' హోటల్ నిర్మించాడొక పుణ్యాత్ముడు. ఆ పుణ్యాత్ముడు మరెవరో కాదు. ఒక మంత్రిగారి మేనమామకొడుకే ' నంటూంటారు కొందరు పాపాత్ములు. ఆ విషయం మనక ప్రస్తుతం., సరే, సదరు హోటేలుకి ప్రారంభోత్సవం చెయ్యవలసిందని, మన మంత్రిగారిని 'కోరిన వెంటనే"దయతో అంగీకరించి; ' అతిముఖ్యమైన రాచకార్యాలన్నీ పక్కకు నెట్టి, మరణశయ్య మీద నున్న బామ్మగారినికూడ విడిచిపెట్టి పొద్దున్నే బయలుదేరి అక్కడికెళ్లి పోయారు.

మంత్రిగారి బామ్మగారి వయసు తొంభైనాలుగు సంవత్సరాలు. అంత' పిన్న' వయసులోనే ఆమె అకాలమరణం చెందినందుగ్గాను - మంత్రిగారి బంధుమిత్రులూ అనుచరులూ సహచరులూ యింకా చాల మంది మంత్రిగారింటి కెళ్ళి భోరున ఏడ్చారు. మరికొందరు మంత్రిగారొచ్చాక ఏడవొచ్చులే, యిప్పట్నించీ ఎందుకు వేస్టనీ, అతి కష్టమ్మీద ఏడుపు ఆపుకొంటున్నారు.

మంత్రిగారికి అరడజను ట్రంక్ కాల్సూ, డజను టెలిగ్రాములూ వెళ్ళాయి. పురప్రముఖులు

ొందరు కార్లు పంపారు. కొందరు స్వయంగా మంత్రిగారి కెదురెళ్ళారు.

ఇతర మంత్రులయిళ్ళకీ, ముఖ్యమంత్రి గారింటికీ, గవర్నర్ గారింటికీ, ాసనసభ్యులయిళ్ళకీ, న్యాయమూర్తుల యిళ్ళకీ, ఉన్నతాధికారుల యిళ్ళకీ, పురప్రముఖుల ిళ్ళకీ వర్తమానాలు వెళ్ళాయి. అంతా హడావిడిగా బయల్దేరి వచ్చేశారు. కొందరు పెద్దలు ుటుకు మంత్రిగారొచ్చాక కబురు చెయ్యమన్నారు. జనం విపరీతంగా వచ్చారు. పత్రికా ిలేఖరులొచ్చారు; ఫొటో గ్రాఫర్లొచ్చారు, పోలీసు వాళ్ళొచ్చారు; సినిమా స్టార్లొచ్చారు. మంత్రిగారి ుల్లు కిటకిటలాడిపోయింది.

కొందరు - కాలుగాలిన పిల్లుల్లా నిప్పుతొక్కిన కోతుల్లా యింట్లోంచి బయటికీ ుయటినుంచి యింట్లోకీ పరుగులెత్తుతున్నారు. ఒక్కరొక్కరుగా విచ్చేస్తున్న పెద్దలకి స్వాగతాలు ెప్పి లోపలికి తీసుకెళ్తున్నారు. కొందరు - వచ్చిన పెద్దలచుట్టూ చేరుతున్నారు. మరికొందరు ుంత్రిగారి బామ్మగారి జీవిత విశేషాలు చెప్పుకుని విచారిస్తున్నారు. కొందరు శవానికి సేవలు ేస్తున్నారు. ఈగలూ దోమలూ రాకుండా విసనకర్రలు పుచ్చుకు విసురుతున్నారు. ంపుకొట్టకుండా పన్నీరు చల్లుతున్నారు. అగరువత్తులు వెలిగిస్తున్నారు. కొందరు మంత్రిగారి ుతీమణికీ, పిల్లలకీ విసురుతున్నారు. ఫాన్ గాలికి ఉక్కిరి బిక్కిరైపోతారని విసనకర్రలు ుచ్చుకుని అతి జాగ్రత్తగా అతి మెల్లగా విసురుతున్నారు; కొందరు కళ్ళుతుడుచుకుంటున్నారు; ొందరు ముక్కులు చీదుతున్నారు; ఓదార్చుదామంటే మంత్రిగారి సతీమణిగాని, పిల్లలుగాని ుడవడం లేదు; తలోకుర్చీలోనూ సీరియస్‌గా కూర్చున్నారు.

అర్థరాత్రి పన్నెండున్నరకి - ముందు నాలుగుకార్లూ వెనక నాలుగుకార్లూ తోడురాగా - మధ్యనున్నకారులో మంత్రిగారు విచ్చేశారు. కారుతలుపు స్వంతచేతుల్తో తెరిచే సౌభాగ్యంకోసమూ, మంత్రిగారికి మొట్టమొదట సానుభూతి తెలియపర్చే మహదవకాశంకోసమూ, ...త్రిగారు లేక పోయినా ఏలోటూ లేకుండా తామెటువంటి ఏర్పాట్లు చేశారో విన్నవించుకోవడం కోసమూ - చాలమంది కారుమీది కెగబడ్డారు. లోపలున్న వాళ్ళు కూడ పరుగెత్తుకొచ్చి కారు చుట్టూ మూగారు. పోలీసులు జోక్యంకలుగజేసుకుంటేగాని మంత్రిగారు లోపలికెళ్ళడానికి వీలైంది కాదు.

మంత్రిగారు ఇంట్లోకిరాగానే చాలమంది ఏడవటం. మొదలెట్టారు. మంత్రిగారు మౌనంగా వెళ్ళి బామ్మగారి శవంపక్కన కూచున్నారు. ఉలకలేదు; పలకలేదు; పరమ సీరియస్‌గా శవాన్ని చూస్తూ కూచున్నారు . ఆయనా ఏడవక పోయేసరికి ఓదార్చుదామని కూర్చున్న వాళ్ళకి మరోసారి ఆశాభంగం కలిగింది.

పెద్దలొక్కరొక్కరూ మంత్రిగారి దగ్గరకొచ్చి తమ తీవ్రవనంతాపాన్నీ, ప్రగాఢ సానుభూతినీ వ్యక్తపర్చి శెలవు తీసుకువెళ్ళిపోయారు. ఆ తర్వాత మంత్రిగారు తమ అంతరంగికులైనవారితో

కొద్దిసేపు ముచ్చటించి, రేపటి అంత్యక్రియల ఏర్పాట్లగురించి ఆ దేశాలిచ్చి, మేడమీది కెళ్ళి పోయారు.

* * *

సరిగ్గా అదేసమయాన - మంత్రిగారింటికి రెండు ఫర్లాంగులదూరాన - ఒక గుడిసెలో

కిరసనాయిల్ దీపం గుడ్డి వెలుగులో - దిక్కూ మొక్కూ, డబ్బూ దస్కం ఏమీలే అభాగ్యుడొకడు - అనామకుడొకడు పాతికేళ్ళ భార్య శవాన్ని ముందెట్టుక్కూచున్నాడు.

అతని భార్యకి తిండిలేక రోగమొచ్చింది. డబ్బు లేక చచ్చిపోయింది.

వారం రోజులు నరకయాతన లనుభవించి అంతకి గంటక్రితమే కన్ను మూసింది.

ఏం చెయ్యాలో అతగాడికేం తోచడం లేదు. కాళ్లూ చేతులూ ఆడ్డంలేదు బంధువుల్లేరు;స్నేహితుల్లేరు;శవాన్ని తగలెయ్యటానిక్కూడా డబ్బుల్లేవు; కళ్ళనిండా నీళ్ళుమాత్రమున్నాయి; చొక్కానిండా, గుండెనిండా చిరుగులు మాత్రమున్నాయి.

అతని పేరూ ఊరూ అనవసరం; మహామహా మంత్రి గారి పేరే మనం చెప్పుకోవటం లేగ - ఆ అనామకుడి పేరెందుకు? అనామకుడనే అందాం.

* * *

తెల్లవారింది.

మంత్రిగారింట్లో మంత్రిగారూ ఆయన భార్యా పిల్లలూ ఏమోగాని - మంత్రిగా భక్తబంధుజనం మటుకు తెల్లవార్లూ శవజాగరణ చేశారు పాపం. మంత్రిగారి బామ్మగా ఆకస్మిక మరణవార్తవిని ఆకాశవాణివారు. చింతిస్తూ ప్రకటించారు. వార్తాపత్రికల్లో మొదటి పేజీల్లో ప్రముఖంగా ప్రచురించారు.

మంత్రిగారి బామ్మగారి ఫోటోదొరక్క - ఒక పత్రికవారు మంత్రిగారి ఫోటోనే వేసేసి 'ఫలానా మంత్రి గారిపై పిడుగుపాటు -దేశానికి తీరనిలోటు ' - అని శీర్షిక పెట్టారు మరో పత్రికా సంపాదకుడు - ' ఫలానా మంత్రిగారి పితామహి మరణం ' అని శీర్షిక పెట్టి ప్రెస్సుకి పంపితే - ప్రెస్సులో అక్షరాలుకూర్చే ఆయనకి ఆవేశమొచ్చి అందులో యింకో అక్షరంకూడా చేర్చేశాడు. చివరికి - " ఫలానా మంత్రిగారి పితామహిషి మరణం" - అని అచ్చయింది ఆ పత్రిక వారిమీద మంత్రిగారు ఆగ్రహించడం వేరేకథ.

ఉదయం తొమ్మిదిగంటలకి బ్రహ్మాండమైన ఊరేగింపుతో శవయాత్ర ప్రారంభమైంది ఒకలారీలో పెద్ద వేదిక సమర్చి దానిమీద శవాన్ని పడుకోపెట్టారు. పక్కనే మంత్రిగారు

లబడ్డారు. మంత్రిగారి భార్యా బిడ్డలూ, యితర పెద్దలూ లారీకి ముందూ వెనకా కార్లలో ర్చున్నారు.

ఇంకా కార్లూ, మోటార్ సైకిళ్ళూ, సైకిళ్ళూ, రిక్షాలూ చాలాచేరాయి. మంత్రిగారి ంటికి శ్మశానం అరమైలు దూరముంటే, యివన్నీ కలిసి మైలు పొడవయ్యాయి.

దారిపొడుగునా - చాలామంది ప్రముఖులూ వ్యాపార సంస్థలవారూ, దుకాణాలవారూ మ్మగారి "భౌతిక కాయం" మీద పూలమాలలుంచి, శవానికీ మంత్రిగారికీ కూడ నమస్కారాలు సి తమతమ భక్తి ప్రపత్తులు వెల్లడించుకున్నారు. శ్మశానానికి చేరేటప్పటికి పదకొండైంది. ప్పటికే అక్కడొక పెద్ద చితి అందంగా పేర్చివుంచారు. పైన రెండొరసలు గంధపుచెక్కలు ూడా పేర్చారు. కలప వ్యాపారస్థుల సంఘంవారు ఒక లారీ నిండా మాంచి ఎండు కట్టెలు ంపారు; నూనెవర్తకుల సంఘంవారు నేతిడబ్బాలు పంపారు.

మంత్రిగారితో పాటు యితర పెద్దలుకూడాకార్లుదిగి చితివరకూ నడిచారు. మిగ జనాన్ని కాస్త ఎడంగానే పోలీసులాపేశారు. దహనకాండ ప్రారంభమయ్యే ముందు - ంత్రిగారి కుడి భుజ మొకాయన కాస్సేపు ఉపన్యసించాడు. బామ్మగారి గుణగణాల్ని శంసించి, ఆవిడ మరణం రాష్ట్రానికేకాక, యావద్భారత దేశానికీ, మళ్ళీ మాట్లాడితే ావత్ప్రపంచానికీ ఎంత నష్టమో వివరించాడు. తనకీ అవకాశం కలిగించినందుకు బామ్మగారికి తజ్ఞతలు చెప్పకుని ఉపన్యాసం విరమించాడు. మంత్రిగారి ఎడం భుజంకూడా ాట్టాడదామనుకున్నాడు గాని, మంత్రిగారే వద్దని వారించారు.

బామ్మగారి మరణానికి దేవతలు కన్నీరు కారుస్తున్నట్టుగా - సన్నగా చినుకు ారంభమైంది.చితి మీద శవాన్ని పడుకోబెట్టారు; జరగవలసిన తతంగమంతా జరిగాక, చితి ీద నెయ్యి కుమ్మరించి, నిప్పంటించారు మంత్రిగారు. భగ్గున; నిలువెత్తున మంటలు ాయి.

* * *

సరిగ్గా అదే సమయాన - అదేశ్మశానంలో మరో మూల - ఆ పుల్లా ఈపుల్లా ఏరుకుని, ే చెదారం పోగుచేసి, భార్య శవాన్ని దహనం చెయ్యడానికి నానాతిప్పలూ పడుతున్నాడు ామకుడు.

చినుకు కాస్త పెద్దదైంది. అంటుకున్న నిప్పు ఆరిపోయింది. ఇంకేం చెయ్యలేక ికిలబడ్డాడు అనామకుడు. వాళ్ళదగ్గిరా వీళ్ళదగ్గిరా అడుక్కున్న పైసలు కాటిసుంకానికే సరిపోయాయి. కట్టెలుకొనడానికి మిగల్లేదు.

తలెత్తి నల్దిక్కులా చూశాడు. ఆ మూల - మంత్రిగారి బామ్మగారి చితి ఇంకా దివిటీ

వెలిగినట్టు వెలుగుతూనే వుంది.

ఉన్నట్టుండి ఆకాశంలో నలువైపులా కారుమబ్బులు కమ్ముకొచ్చాయి. మంత్రిగా బామ్మగారి అంత్యక్రియలు చూడ్డానికొచ్చిన జనమంతా వెళ్ళిపోయారు. బామ్మగా భౌతికకాయం దాదాపు బూడిదైంది. బూడిదయ్యేదాకా వుంటామన్న వాళ్ళిద్దరూ, కాస్త వెచ్చ ఏదైనా తాగివద్దామని ఎక్కడికో వెళ్ళారు; శ్మశానంలో ఒక్క పురుగు మిగల్లేదు; అనామకుడ తప్ప.

అంతా వెళ్ళిపోయాక అనామకుడు మెల్లగా లేచి, భార్యశవం భుజాన వేసుకు బామ్మగారి చితి దగ్గరకొచ్చాడు; శవాన్నికిందదింపాడు; ఒక్క నిమిషం ఆలోచించాడ ;ఆలోచించేవ్యవధి లేదు. పెద్ద వర్షం వచ్చేట్టుగా వుంది. వేరే చితి తయారుచేసి అంటించాలం కష్టం; ఈ లోగా యెవరైనా రానచ్చు. అందుకే వెంటనే తన కర్తవ్యం నిర్ణయించుకున్నాడు

విడిగాపడివున్న కట్టెలు కొన్ని తీసి చితిలో వేశాడు. భార్యశవాన్ని చితిమీదవుం మరికొన్ని కట్టెలు వేశాడు. మంటలు మళ్ళీ నిలువెత్తున లేచాయ్!

* * *

కొద్ది రోజుల తర్వాత - మంత్రిగారిబామ్మగారి చితాభస్మాన్ని నగరానికి సమీపాన వు నదిలో కలపడం కోసం - పెద్ద ఎత్తున ఏర్పాటైన కార్యక్రమంలో, అనామకుడు కూ ఆనందంగా పాల్గొన్నాడు.

*(సృజన - ఆగష్టు - 197*